


HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 4-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చని ప్రభుత్వం

## విద్య వైద్య రంగాలను విస్మరించారు

## జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత

5లో

# మాలే కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి



## కన్నేపల్లి లో ఘనంగా సావిత్రి జ్యోతిబాపూలే విగ్రహావిష్కరణ

### ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరణ

**బెల్లంపల్లి జనవరి 3 (క్రైమ్ మిర్రర్)** బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే,సావిత్రిబాయిపూలే దంపతుల విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన సావిత్రి జ్యోతిబాపూలే విగ్రహాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, భారత సమాజంలో విద్యా విప్లవానికి నాంది పలికిన మహనీయులు జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళల విద్య, దళితుల హక్కులు, సామాజిక సమానత్వం కోసం వారు చేసిన పోరాటం నేటి తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. వారి ఆలోచనలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

9లో

# పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన జక్కిలి ఐలయ్య యాదవ్

**చౌటుప్పల్.జనవరి 03. క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కిలి ఐలయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు . హైదరాబాదులో ని ఆయన నివాసంలో కలిసిన ఐలయ్య యాదవ్ వారిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో నెట్టు శ్రీకాంత్, కరంటోతు గోపి తదితరులు పాల్గొన్నారు.



# త్రిపురారం లో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



**త్రిపురారం: జనవరి 03: క్రైమ్ మిర్రర్ :** భారతీయ సామాజిక సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయి పూలే. నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలేకు ఆమె సతీమణి. ఈరోజు ఆమె 195 వ జయంతిని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా త్రిపురారం మండల, గ్రామ కేంద్రంలో ఉన్న లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో, పాఠశాల ప్రధానాచార్యులు మరియు నిర్వాహకులు “మహిళా ఉపాధ్యాయ దినోత్సవం” నిర్వహించారు. అలాగే ఆవిడ జన్మదిన వేడుకలు కూడా ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్రిపురారం గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన భైరం లక్ష్మీ కృష్ణ, విశిష్ట అతిథులుగా భైరం రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ భైరం లక్ష్మీ కృష్ణ మాట్లాడుతూ స్త్రీకి విముక్తి అనేది విద్య ద్వారానే సాధ్యపడుతుందని బలంగా నమ్మిన వ్యక్తి సావిత్రి బాయి పూలే అని ప్రశంసించారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి ఆమె అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందిమల్ల దామోదర్ మరియు సమన్వయకర్త (కరస్పాండెంట్) తుమ్మలపల్లి వెంకటరెడ్డి, మహిళా ఉపాధ్యాయులు కవిత, క్రాంతి, మానస, మాధవి, సరిత, జ్యోతిలక్ష్మి, ప్రసన్న, మనీషా శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం సందర్భంగా మాటూరులో నూతన వస్త్రాల పంపిణీ



**త్రిపురారం : జనవరి 03 : క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం మాటూరు గ్రామంలో ప్రతీ యేటా నూతన సంవత్సర మరియు క్రిస్మస్ వేడుకల సందర్భంగా పిల్లలు, వితంతు మహిళలు మరియు వృద్ధులకు “న్యూ లైఫ్ ఫౌండేషన్” సంస్థ నూతన వస్త్రాల పంపిణీ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే క్రిస్మస్ మరియు 2026 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని “న్యూ లైఫ్ ఫౌండేషన్” వ్యవస్థాపకులు, మాటూరు గ్రామానికి చెందిన ధానావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో మాటూరు గ్రామ పిల్లలు, వృద్ధులు మరియు పేద వితంతు మహిళలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ప్రతీ యేటా ఒక ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఫౌండేషన్ నిర్వాహకులు మరియు కార్యదర్శి వినీత దగ్గరుండి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ ఒక్కరికీ నూతన వస్త్రాలు అందేలా ఆమె పర్యవేక్షించారు. న్యూ లైఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ధానావత్ బాలు నాయక్ (పాస్టర్) మాట్లాడుతూ కేవలం సమాజంలో పేదల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం ఈ ఫౌండేషన్ స్థాపించానని, వారి సాధికారత కోసం నిత్యం కృషి చేయడమే తన లక్ష్యం అని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురు పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



# మారేపల్లి మల్లారెడ్డిని ఘనంగా సన్మానించిన ట్రాస్మా

**చౌటుప్పల్.జనవరి 03.క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో స్థానిక మల్లికార్జున హై స్కూల్లో శనివారం ట్రాస్మా మండల స్థాయి సమావేశమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్కూల్ కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి స్థానిక ఎన్నికలలో కొమ్మాయిగూడెం సర్పంచిగా గెలుపొందిన సందర్భంగా స్థానిక ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు ఘనంగా సన్మానించారు. అనంతరం మారేపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ… ఈ విజయం ప్రైవేట్ పాఠశాల యజమానుల అందరిదని అన్నారు. కొమ్మాయిగూడెం ప్రజల ఆధార అభిమానులతో గెల్పొందానని గ్రామ ప్రజలకు సేవలు అందించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా జిల్లా అధ్యక్షులు పాలకూర వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.వి.బి కృష్ణారావు, ట్రాస్మా మండల అధ్యక్షులు టి కృష్ణంరాజు, జనరల్ సెక్రెటరీ ఎస్ డి సయ్యద్, ట్రెజరర్ కే శ్రీనివాస్, ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఉజ్జిని మంజుల, శ్రీకాంత్, గోదాదేవి, షమీం, మల్లేష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.






# తొలి మహిళా ఉపాధ్యాయురాలికి నివాళులు అర్పించిన ప్రజాసంఘాల నాయకులు

**నల్లకుంట, జనవరి 03(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి హైదరాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి తిప్పరాజు కృష్ణ అధ్వర్యంలో శనివారం సావిత్రి భాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బడుగుల బాలకృష్ణ , రాష్ట్ర నాయకులు రంగుల వేణు, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య, రాష్ట్ర యూత్ అధ్యక్షులు లకడంపల్లి నర్సిములు, నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్లనర్వ శ్రీశైలం, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి సోమరాజు రాజు. తదనంతరం లకడంపల్లి నర్సిములు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆనాడు మహిళలకు చదువు అవసరం అని చాటిచెప్పిన ఘనత వారికే దక్కుతుందని మహిళ హక్కులే మానవ హక్కులని నినాదించి సనాతన, ఛాందస ,మత ,సాంఘీక మూఢ దురాచారాల నిర్మూలకై ఉద్యమించిన సామాజిక వైతాళికురాలు కావున ఆమె జన్మదినం రోజును జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# చలమల్ల సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములోని కిష్టాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలుట్ల కుమార్, ఈరటి చెన్నయ్య, నూతనకంటి లింగస్వామి, మునుకుంట్ల బలరాం లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు..కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై నమ్మకంతో ,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సురిగి నర్సింహ గౌడ్, పాలకూరి నాగరాజుగౌడ్, వేముల నర్సింహగౌడ్, కుమార్ గౌడ్, చేపూరి కిరణ్ పాల్గొన్నారు

# మంచినీటి సమస్య తీర్చిన -సర్పంచ్ లోడే రఘు



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 03(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం గ్రామంలో గత కొన్నేళ్లుగా పరిష్కారానికి నోచుకోని 9వ వార్డు మంచినీటి సమస్యకు సర్పంచ్ లోడే రఘు చొరవతో మోక్షం కలిగింది. గత పాలకులు పట్టించుకోని ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్, వెంటనే పంచాయతీ సిబ్బందితో పైపులైన్ మరమ్మతులు చేయించారు. పైపుల్లో పేరుకుపోయిన మట్టి,వేర్లను తొలగించి మంచినీటి సరఫరాను పునరుద్ధరించారు. తమ దాహార్తిని తీర్చిన సర్పంచ్ రఘు కి వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కిషన్,గడ్డం రవి, సుశీల,మంచాల రవి,యాదగిరి, వెంకటేశం గౌడ్,బిక్షపతి గౌడ్,యాదయ్య,గాలయ్య, ఊశయ్య తదితరులు పాల్గొన్నారు

# పుర ఎన్నికల నేపథ్యంలో క్యాతనపల్లిలో కదలికలు

**ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంకేతాలు**

**తాత్కాలిక ఓటర్ల జాబితా విడుదలతో రాజకీయ వేడిరామ**

**కృష్ణాపూర్ జనవరి 3 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి పురపాలక ఎన్నికల సందడి మొదలైంది. ఇటీవల పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తికావడంతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించింది. ఫిబ్రవరి నెలలో ఎన్నికలు జరిపే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. ఈ క్రమంలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన తాత్కాలిక ఓటర్ల జాబితాను అధికారులు విడుదల చేశారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 22 వార్డులు ఉండగా, మొత్తం ఓటర్లు 29,785 మంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీరిలోపురుషులు: 14,761మహిళలు: 15,024థర్డ్ జెండర్: 01గా ఉన్నారు.రాజకీయ నాయకుల్లో మొదలైన ఉత్కంఠగత పాలకవర్గాల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది గడుస్తుండటంతో అప్పటి నుంచి మున్సిపాలిటీలో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. తాజాగా ఎన్నికల సంకేతాలు రావడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,



బీఆర్ఎస్, బీజేపీ, సిపిఐల కు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు టికెట్ల కోసం ప్రయత్నాలను ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. వార్డు స్థాయిలో సమావేశాలు, నాయకులతో సంప్రదింపులు, పార్టీ పెద్దల వద్ద లాబీయింగ్ వంటి కార్యక్రమాలతో క్యాతనపల్లి రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. జనవరి రెండో వారంలో వార్డ్ ల రిజర్వేషన్ల జాబితా ప్రభుత్వం ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

# అక్షరాన్ని ఆయుధంగా మలిచిన ధీశాలి సావిత్రిబాయి పూలే

**భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కరిణి సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో మహిళా హక్కులకై పోరాడుదాం...**

**ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపు**

**భువనగిరి, జనవరి 03(క్రైమ్ మిర్రర్):** అమ్మ నాన్న జన్మనిస్తే ఈ దేశంలో ఉండే ప్రతి ఆడపిల్ల జీవితాన్ని విద్యతో వెలిగించింది సావిత్రిబాయి పూలేనని, అణగారిన వర్గాల జీవితాల్లో జ్ఞాన జ్యోతులు వెలిగించి ఈ దేశ అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధార పోసిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలపై జరుతున్న దాడులకు, హత్యలకు, అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళల హక్కులకై ఐక్యంగా పోరాడుదామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపునిచ్చినారు. శనివారం ఐద్వా భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా మండలంలోని చీమల కొండూరు గ్రామంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం నాగమణి మాట్లాడుతు పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసునని ఆవేదన వెలిబుచ్చారు. కానీ సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకురాలు సావిత్రిబాయి పూలేనని అన్నారు. ఆనాడు కులానికి వ్యతిరేకంగా పితృస్వామ్య వ్యవస్థపై తమ కలంతో యుద్ధం నడిపిన కవయిత్రి అన్నారు. తన యుక్తవయసులోనే శూద్రులకు, దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవతావాది సావిత్రిబాయి పూలే అన్నారు. స్త్రీ పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కుని అందుకు అందరూ చదువుకోవాలని, అందరూ సమానంగా



బ్రతకాలని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలేనని అన్నారు. నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి పూలే స్ఫూర్తి చాలా గొప్పదని 19వ శతాబ్దంలో ఆమె సాగించిన కృషి, ఉద్యమాలు కులం, వర్గం, లింగవివక్ష తోకముడవక తప్పలేదు. ఆమె స్ఫూర్తితోనే మన దేశంలో ఆడపిల్లలు అబ్బాయిలతో సమానంగా ఆధునిక విద్య చదువుతూ అన్నింట్లో ముందుండి పార్లమెంటులో, అసెంబ్లీలో ప్రజా ప్రతినిధులుగా మగవారితో సమానంగా ఉద్యోగాలలో రాణిస్తూ ముందుకు పోతున్నారంటే అందుకు స్ఫూర్తి సావిత్రిబాయి పూలనే అన్నారు. నేడు దేశంలో మహిళల పైన రోజురోజుకు అనేక రకాలైన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు అత్యాచారాలు కొనసాగుతున్నాయని ఈ దాడులకు వ్యతిరేకంగా నాటి నేటి స్ఫూర్తిదాత సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు సంఘటితంగా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని నాగమణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మంగ శ్రీవాణి, ఐద్వా మండల కమిటీ సభ్యురాలు పల్లెర్ల పద్మ, గ్రామ నాయకురాలు రాగుల ఎల్లమ్మ, గౌరమ్మ, లక్ష్మి, జిలకపల్లి సత్తమ్మ, అంగడి పోచమ్మ, బుగ్గ మమత, నారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విజేత సూపర్ మార్కెట్స్ అధినేతను మర్యాదపూర్వకంగా కలిసిన డి ఎస్ ఆర్ కె ప్రసాద్..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని విజేత సూపర్ మార్కెట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జగన్ మోహన్ రావు ని ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్, మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు కి ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ శాలువాతో ఆయనను సత్కరించడం జరిగింది.



# తెలంగాణ డీజీపీతో పెన్ కౌంటర్ సీఎండీ మర్యాద పూర్వక భేటి..

**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):-** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డిని, పెన్ కౌంటర్ దినపత్రిక సీఎండీ నాగుల ఆనంద్ కుమార్ నేత, శనివారం మర్యాద పూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా నాగుల ఆనంద్ కుమార్ నేత మాట్లాడుతూ, డిజిపిగా శివధర్ రెడ్డి బాధ్యతలను స్వీకరించిన తర్వాత, శాంతి భద్రతల సంరక్షణలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతుందన్నారు. 2026 సంవత్సరం శాంతి భద్రతల పరిరక్షణలో, తెలంగాణ అగ్రస్థానంలో కొనసాగాలని ఆకాంక్షించారు. శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, తగిన చర్యలు తీసుకున్న తెలంగాణ యావత్ పోలీస్ యంత్రాంగానికి, ఈ సందర్భంగా నాగుల ఆనంద్ కుమార్ నేత అభినందనలను, శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా ఉపాధ్యాయుల కు సన్మానం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** దిశా నిర్దేశకులు మహిళా ఉపాధ్యాయులువిద్యార్థులకు చక్కటి దిశా నిర్దేశం చేయడంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర కొనియాడ దగినదని ఆక్స్ఫర్డ్ పాఠశాల వ్యవహర్త పెద్ది నరేందర్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని పాఠశాలలో సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యా యుల ఎక్కువగా పని చేయుచున్నారని, వారి బోధనలో విద్యార్థి లోకం ఉన్నతంగా తయారవుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఆయన శాలువాతో సన్మానించారు. వారికి పాఠశాలలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పెద్ది పద్మ, నమ్ముల ఆనందకుమార్, షమీం, ఎన్ లింగస్వామి, ఎస్ జ్యోతి, రమాదేవి, ఎన్ మాధవి, కే మౌనిక, ఆసియా, సంపూర్ణ, స్వప్న, స్వాతి, ఎన్ కీర్తి, తదితరులు పాల్గొన్నారు.



## సింగారం గ్రామానికి వాటర్ ఫిల్టర్, ఏటీఎం మిషన్ ఇవ్వడానికి అంగీకారం

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి



క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 03:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డిని ఆత్మకూరు(ఎం) మండలం సింగారం గ్రామ సర్పంచు పన్నాల వనజ సత్తిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి గ్రామంలోని గత కొన్ని నెలలుగా వాటర్ ఫిల్టర్ పనిచేయకపోవడంతో కొత్త వాటర్ ఫిల్టర్ మరియు ఏటీఎం మిషన్,మధిర కాల్వపల్లి గ్రామంలోని ఫిల్టర్ కీ ఏటీఎం మిషనును అడగడం జరిగింది. మా గ్రామాన్ని తన సొంత గ్రామంగా భావించి, మా గ్రామంపై అభిమానంతో అడగగానే కాదనకుండా మా గ్రామానికి వాటర్ ఫిల్టర్ మరియు ఏటీఎం మిషన్ ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది.వారు గతంలో కూడా మా గ్రామానికి ఎన్నో సేవలు చేసారు. వారికి మా తరఫున మా గ్రామ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సర్పంచ్ పన్నాల వనజ సత్తిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జామ యాదయ్య,దేవరపల్లి ప్రభాకర్ రెడ్డి,అంబటి కిరణ్, వల్లాల సురేష్,దేవరపల్లి సురేందర్ రెడ్డి,పల్సం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర సోమిరెడ్డిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 03: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షునిగా ఎన్నికైన లింగరాజుపల్లి గ్రామ సర్పంచు ఎర్ర సోమిరెడ్డిని అభినందించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.అనంతరం బూడిద బిక్షమయ్య గౌడ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచు,మరియు లింగరాజుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు.

## ఎర్ర సోమిరెడ్డిని శాలువా కప్పి సన్మానించిన ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 03: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన లింగరాజుపల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డిని ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శాలువతో సత్కరించడం జరిగింది.తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచు సోమిరెడ్డి.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా విద్యే సమాజాభివృద్ధికి మూలశీ- సావిత్రిబాయి పూలే

బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్

సంస్థాన్ నారాయణపూర్, జనవరి 03(క్రైమ్ మిర్రర్): చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఘనంగా నిర్వహించారు.సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడపిల్లల విద్య కోసం జీవితాంతం పోరాడిన మహిళా చైతన్యమూర్తి, సామాజిక ఉద్యమకారిణి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన నారాయణపూర్ గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, కంకణాలగూడెం గ్రామ సర్పంచ్ పాలెం వీరేశం ని బీసీ సంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ మాట్లాడుతూ మహిళా విద్యే సమాజాభివృద్ధికి మూలమని పేర్కొంటూ, సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్, మహిళా సంఘం అధ్యక్షురాలు సత్తెమ్మ, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కొప్పు



రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ బచ్చగోని గాలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉప్పల లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి , సంస్థాన్ నారాయణపూర్, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూర్ సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొన్రెడ్డి నరసింహ, వెంకం భాయ్ తండా సర్పంచ్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల లక్ష్మయ్య ,సురపల్లి వెంకటేష్, వార్డు సభ్యులు , వివిధ సంఘాల నాయకులు , ఇటీవల ఎన్నుకోబడిన సర్పంచులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి

సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్

చౌటుప్పల్.జనవరి 03. మిర్రర్ : ప్రతి ఒక్కరూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. శనివారం సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ.. మహిళలు,దళితులు, చదువు కోవడం కఠినమైన సామాజిక ఆంక్షలు ఉన్న కాలంలో వాటినన్నిటిని ఛేదించి విద్యా మాత్రమే విముక్తికి మార్గమని నిరూపించిన ధైర్యశాలి సావిత్రిబాయి పూలే అని అన్నారు. అణచివేత అవమానం ,అపహాస్యం, వంటి ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ కూడా సమానత్వం, మానవత్వం, న్యాయం అనే విలువల కోసం ఆమె అలుపెరగకుండా పోరాడారు అని అన్నారు. సావిత్రిబాయి పూలే దృష్టిలో చదువు అన్నది కుల, లింగ ,వివక్ష ,నుంచి విముక్తి పొందే ఆయుధమని ఇలాంటి పోరాటాల ఫలితంగానే బాలికల విద్య, దళితుల చదువు, వితంతువుల జీవితాల్లో వెలుగు నింపిందని అన్నారు. సావిత్రిబాయి పూలే కేవలం బోధనకే పరిమితం కాకుండా అనాథల, వితంతువుల, రోగుల సేవలోనూ పాల్గొని ఉపాధ్యాయ వృత్తికి మానవీయ విలువలను జోడించారని అన్నారు.



సావిత్రిబాయి పూలే నిజమైన మొదటి సంఘసంస్కర్త సమాజం కోసం జీవించి సమాజం కోసం మరణించిన వ్యక్తి మాత్రమే అసలైన సంఘసంస్కర్త అవుతారని తెలిపారు. సావిత్రిబాయి పూలే ఆశయాల సాధన కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు ముందుండి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు అవ్వారి రామేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సీనియర్ నాయకులు బండారు నరసింహ, దండా అరుణ్ కుమార్, గోపగోని లక్ష్మణ్, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్, ఎండి ఖయ్యూం, బొడ్డు అంజిరెడ్డి, భావనలపల్లి స్వామి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, చికురు ఈ దయ, ముగుదాల రాములు, గుణముని ఐలయ్య, దాసరి ప్రకాష్, బొడ్డు రాజు, తూర్పునూరు మల్లేశం,అవ్వారి గోవర్ధన్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కారం

ఎక్కడ అవసరం ఉంటే అక్కడే సర్పంచ్ పాలన

ఇదే ప్రజలకు కావాల్సిన నిజమైన నాయకత్వం.

సంస్థాన్ నారాయణపురం, జనవరి 03(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి దిశగా మరో ముందడుగు పడింది.గ్రామంలోని ఐదవ, ఆరవ వార్డులలో పారిశుధ్య కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడినవి .కాలువల శుభ్రత, చెత్త తొలగింపు, పరిశుభ్ర వాతావరణం కల్పించడంలో సర్పంచ్ చొరవ ప్రశంసనీయం.శుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన ప్రజలు అనే లక్ష్యంతో పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోంది.గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న గౌరవ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చని ప్రభుత్వం

విద్య వైద్య రంగాలను విస్మరించారు

జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత



**నూతనకల్( క్రైమ్ మిర్రర్) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జనం బాట నిర్వహిస్తున్నట్లు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం ఆమె నూతనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యా ,వైద్య రంగాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. సూర్యాపేట ప్రాంతం విప్లవాలకు పురిటి గడ్డ అని. మారోజు వీరన్న ,మల్లు స్వరాజ్యం, బండి యాదగిరి ,తొట్ల మల్సూర్ లాంటి పోరాట యోధులు ఈ ప్రాంతం వారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులను ప్రభుత్వము పట్టించుకోవడంలేదని అమరవీరులకు కోటి రూపాయలు అందజేస్తామని ఎన్నికల వాగ్దానంలో చేసిన మాటలను వట్టి మాటలు గా మిగిలాయని అన్నారు. వైద్య రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారని తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రాంతీయ హాస్పటల్లో సందర్శించినప్పుడు నెలలో 2 డెలివరులు అవుతున్నాయని , గత బిఆర్ఎస్ ప్రభుత్వం 100 పడకల హాస్పటల్ కు మంత్రిచే శంకుస్థాపన చేశారని, తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కూడా రెండవసారి శంకుస్థాపన చేసిన పనులు ఇంకా కొనసాగుతున్నాయని ఆవేదన తెలిపారు. నూతనకల్ మండల కేంద్రంలో బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , రోడ్డుపైన మహిళలు వృద్ధులు గంటల తరబడి నిలబడి ఉండాల్సి వస్తుందని, ముఖ్యంగా మహిళలకు మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో నాన ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానంను నెరవేర్చకుండా గద్దెనెక్కాగా వాటి అమలు గురించి పట్టింపు లేదని అన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో కనీసం జూనియర్ కళాశాల లేకపోవడం, విద్య పట్ల వారికున్న నిర్లక్ష్య ధోరణి కనబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చడానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోరాడుతామని పిలుపునిచ్చారు.అనేక సంవత్సరాల సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా ఉన్న నూతనకల్ గడ్డ పోరుగడ్డ అని, ఇక్కడి మహిళలు ప్రతి ఒక్కరూ మల్లు స్వరాజ్యం లాగా కనపడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి, రాష్ట్ర నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్,పిట్టల మహేష్, దుగ్యాల రవీందర్ రావు, తదితర నాయకులు ,కార్యకర్తలు ఉన్నారు.



## రైతులకు యూరియా అందుబాటులో ఉంది యూరియా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవు

సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ గౌడ్

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను శనివారం రోజున సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ గౌడ్ మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు.ఎరువుల దుకాణాలలో ప్రతీ రోజు యూరియా అమ్మకాలు ఈ పాస్ మిషన్ ద్వారానే జరగాలని, యాసంగి సీజన్ కు సరిపడా యూరియా మరియు ఇతర ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని యూరియా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని తెలియజేశారు.ఆత్మకూరు(ఎం) మండలంలో కో-ఆపరేటివ్ సొసైటీలు మరియు ప్రైవేటు డీలర్ల దగ్గర మొత్తం 40 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది.రైతులు ఎరువులను సిఫార్సు చేసిన మోతాదులో మాత్రమే వాడాలని అధిక మోతాదులో వాడడం వలన పంట పొలాలకు చీడపీడల సమస్య అధికమవుతుందని తెలియజేశారు.పంటకు కావలసిన ఎరువులను ఒకేసారి కాకుండా మూడు దఫాలుగా వేసుకోవడం వల్ల అధిక ప్రయోజనం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సిబ్బంది అక్షంతల బిక్షం,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా శ్రమదానం

పాల్గొన్న సర్పంచు కోన్న లక్ష్మి కిష్టయ్య

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 03:** గ్రామంలో పరిశుభ్రత ఉంటేనే మనకు ఎంతో మంచిది అందులో భాగంగా శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా తిమ్మాపురం గ్రామ సర్పంచ్ కోన్న లక్ష్మి కిష్టయ్య, ఉప సర్పంచు బట్టు మహేష్, ఉపాధి హామీ ఏపిఓ బి రమేష్ గౌడ్, ఈసీ ఎస్ శ్రీనివాస్ గౌడ్, టీఏ డి నిర్మల,పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనరంజన్,ఎఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి,గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, వేముల రాములమ్మ మరియు గ్రామస్తులు అందరూ కలిసి శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచు కోన్న లక్ష్మికిష్టయ్య మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే మనకు ఎంతో మంచిదని అన్నారు. గ్రామస్తులు తమ గృహ సముదాయాల చుట్టు శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.



# సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి

ఎంజేపీటీ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**చౌటుప్పల్.జనవరి 03. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి,జిల్లా చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపల్ బి.శిరీష ఉపాధ్యాయులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా పూలే సావిత్రిబాయి సమాజాన్ని చైతన్యపరిచిందని తెలిపారు.మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి సావిత్రిబాయి జీవితాంతం కృషి చేశారని విద్యార్థులకు తెలిపారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ శిరీష శాలువాలతో ఘనంగా సత్కరించి మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులకు క్విజ్, అంత్యక్షరి, క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల నిర్మాణానికి గ్రామ నర్సరీ ఏర్పాట్లకు కోలతలు ఇచ్చిన ఉపాధి అధికారులు

ముఖ్య అతిథులుగా సర్పంచు ఉప సర్పంచు కోన్న లక్ష్మికిష్టయ్య,బట్టు మహేష్



**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీలో శనివారం రోజున ఉపాధి హామీ పథకంలో మంజూరు అయిన వ్యక్తి గత ఇంకుడు గుంతల నిర్మాణానికి సర్పంచు కోన్న లక్ష్మి కిష్టయ్య మరియు ఉప సర్పంచు బట్టు మహేష్ ల సమక్షంలో ఉపాధి హామీ అధికారులు ఏపిఓ బి రమేష్, ఈసీ ఎస్ శ్రీనివాస్, టీఏ డి నిర్మల, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనరంజన్, ఎఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి,గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, వేముల రాములమ్మ లబ్దిదారులకు కోలతల ప్రకారం ఇంకుడు గుంతలకు ముగ్గు పోయడం జరిగింది. అనంతరం గ్రామ నర్సరీ పనులను సర్పంచు కోన్న లక్ష్మి కిష్టయ్య ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది.



## రాఘవాపురం గ్రామంలో శ్రమదానం

**యతీశ్వర మిత్రమండలి ఆధ్వర్యంలో..క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 03:** అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి గ్రామంలో పరిశుభ్రత ఉంటేనే మనకు ఎంతో మంచిది అని అన్నారు.శనివారం రోజున రాఘవాపురం గ్రామంలో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా రాఘవాపురం గ్రామ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్ అందరూ కలిసి శ్రమదానం కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఎర్కల యతీశ్వర్ గౌడ్,గ్రామ వార్డ్ సభ్యులు మరాఠీ సౌజన్య,మేడి మానస,మోషం శ్రీనివాస్,కూరెళ్ళ మహేష్,తుమ్మలగూడెం మచ్చగిరి,మగ్రిపల్లి సతీష్, మరియు గ్రామ కార్యదర్శి కూరెళ్ల ప్రభాస్,యతీశ్వర మిత్రమండలి సోషల్ మీడియా కన్వీనర్,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ 14వ వార్డు మెంబరు రజితను సన్మానించిన పద్మశాలి సంఘం



**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం ఆంగ్ల నూతన సంవత్సరంనాడు పద్మశాలి భవనంలో సమావేశం జరుపబడినది. ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ ఎన్నికలలో 14వ వార్డు మెంబర్గా నోముల రజిత యాదగిరి గెలుపొందారు.వారిని పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు,కార్యదర్శి ఎలగందుల (టైలర్)శ్రీనివాస్,మరియు సంఘం సభ్యులు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆటో యూనియన్ డ్రైవర్ల ముందస్తు అరెస్ట్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ వెలుతున్న ఆటో డ్రైవర్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులను అక్రమం గా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ సంఘం చిట్యాల మండల అధ్యక్షులు జిట్ట స్వామి తెలిపారు.చిట్యాల మండల కేంద్రంలో శనివారం నాడు తెల్లవారు జామున స్థానిక పోలీసులు ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకుల ఇండ్ల వద్ద, మరియు హైదరాబాద్ వెళ్ళే వారిని అరెస్ట్ చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.అనంతరం వ్యక్తి గత పూచీ పై పంపించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మునుకుంట్ల శ్రీను, గంగారపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన టిఎన్జీవోస్ యూనియన్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఈరోజు టీఎన్జీవోస్ యూనియన్ ఆఫీస్, ఖమ్మం నందు మహిళా విద్యా ప్రకాశదీప్తి,సామాజిక సంస్కరణ యోధురాలు, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే గారి 195వ జయంతి కార్యక్రమం టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా హాజరైన మహిళా ఉద్యోగులకు శాలువాతో చిరు సత్కారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూసావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు గా మహిళలకు విద్యావకాశాలు కల్పించేందుకు తన జీవితాన్ని అర్పించిన మహోన్నత యోధురాలుగా నిలిచారని, మహిళా సాధికారత, సమానత్వం, విద్యా హక్కు కోసం ఆమె చూపిన దారి నేటికీ సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆలోచనలు, విలువలు స్ఫూర్తిగా తీసుకొని, బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వ సాధనలో టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడు ముందుంటుందని, సంఘ నాయకత్వంలో కూడా మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు చదువుకోవటమే నేరం అనుకునే రోజులలో భర్త



ప్రోత్సాహంతో తను చదువుకొని, ఆనాటి ఆడపిల్లలకు చదువు చెప్పి దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులుగా ఘనతకెక్కిన సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకోవడం, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరికీ గర్వకారణం. వారి స్ఫూర్తితో మనమందరం ముందుకు వెళ్లాలి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్.ఎస్. జైపాల్, ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, జాయింట్ సెక్రెటరీ బుస చంద్రశేఖర్, నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకర చారి,రఘునాథపాలెం యూనిట్ కార్యదర్శి శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్.విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, మెడికల్ ఫోర్ అధ్యక్షులు సైదులు, జాయింట్ సెక్రెటరీ కృష్ణ, వీరన్న, టీఎన్జీవోస్ నాయకులు ఎం.కోమలి, పి.మాధురి, బుర్రి వెంకటేశ్వర్లు, సిహెచ్.నాగమణి, బాలాజీ, ఎం.బాలు, కే.నరేందర్ రెడ్డి, ఎన్.రమేష్, తదితరులు పాల్గొన్నారు

## ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదులో జాప్యం ఉండరాదు

- **పండుగల సమయంలో గ్రామాల్లో నిఘా కట్టుదిట్టం చేయాలి..**
- **జిల్లా ఎస్పీ కె.నరసింహ**

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ కే.నరసింహ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ లో ఉన్న పలు రికార్డులను, పోలీస్ స్టేషన్ నిర్వహణ, పరిసరాలు, ఫిర్యాదుల నిర్వహణ, రిసెప్షన్ మేనేజ్మెంట్ మొదలగు అంశాలను పరిశీలించారు, రహదారి వెంట పటిష్టమైన నిఘా ఉంచి భద్రత పర్యవేక్షణ చేయాలని అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణా రోడ్డు ప్రమాదాలను పటిష్టంగా నిర్మూలించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి నుండి ఫిర్యాదులతో మర్యాదగా, గౌరవంగా నడుచుకోవాలని అన్నారు. ప్రతి ఫిర్యాదు పై వెంటనే త్వరితగతిన స్పందించి, ప్రాథమిక విచారణను వేగంగా నిర్వహించి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదులో ఎలాంటి జాప్యం ఉండవద్దని సూచించారు. సంఘటనలపై, పిర్యాదులపై త్వరగా కేసులు నమోదు చేసి దర్యాప్తు వేగంగా చేయాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు అమలైయ్యేలా నాణ్యమైన దర్యాప్తు చేయాలని అన్నారు, సిబ్బందికి ఎలాంటి



సమస్యలు ఉన్నా ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని, జట్టుగా పనిచేయాలని సూచించారు. పండుగల సమయంలో గ్రామాల్లో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసి దొంగతనాలను నివారించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులోకి ఉండే విధంగా విజువల్ పోలీసింగ్ నిర్వర్తించాలి, డయల్ 100 ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాత్రిళ్ళు పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి, నిఘా ఉంచాలని సూచించారు. రోడ్డు భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎస్సై నాగరాజు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన జక్కిలి ఐలయ్య యాదవ్.

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 03(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ ను నియోజకవర్గ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కిలి ఐలయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు . శనివారం హైదరాబాదులో మహేష్ గౌడ్ నివాసంలో ఆయనను కలిసిన ఐలయ్య యాదవ్ ..శాలువాతో సన్మానించి పూల బోకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.. యువజన కాంగ్రెస్ నాయకులు నెట్టు శ్రీకాంత్, కరంటోతు గోపి తదితరులు పాల్గొన్నారు.



# నో హెల్మెట్ నో పెట్రోల్

- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.
- నిబంధనలు పాటిద్దాం, ప్రాణాలు కాపాడుకుందాం
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా, జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడాలనే ముఖ్య లక్ష్యంతో, ఈ నెల 31వ తేదీ వరకు, జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తెలిపారు. ఈ మాసోత్సవాల ప్రారంభ సందర్భంగా, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల వాల్ పోస్టర్‌ను, జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లే జరుగుతున్నాయని, ప్రజలలో అవగాహన పెంపొందించడమే ఈ మాసోత్సవాల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని విద్యాసంస్థలు, బస్ స్టాండ్లు, ప్రధాన కూడళ్ళు, మార్కెట్ ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో, ఆటో, లారి డ్రైవర్ లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు ద్వారా, విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా, వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి, తలకు తీవ్రగాయాలై అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మోటర్ వాహనాల చట్టం 1988 ప్రకారం హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలనే ఉద్దేశంతో, "నో హెల్మెట్ నో పెట్రోల్" అనే నినాదాన్ని జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ యజమానులతో, జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించి, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా, ప్రజల ప్రాణాలు కాపాడుటలో మీ వంతు సహకారంగా హెల్మెట్ ధరించిన, ద్విచక్ర వాహనదారులకే పెట్రోల్ అందించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని



సూచించినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలోని ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా, హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్ అందించబడదని ఆయన స్పష్టం చేశారు. అలాగే ప్రతి వాహనదారుడు సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగంతో వాహనాలు నడపరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, కాబట్టి అటువంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై, చట్టప్రకారం చర్యలు తీసుకుంటూనే, అవసరమైన చోట కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరోసారి, "రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత నిబంధనలు పాటిద్దాం, ప్రాణాలు కాపాడుకుందాం"అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, అడిషనల్ ఎస్పి రమేష్, నల్లగొండ డిఎస్పీ శివరాంరెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి లావణ్య, ఎస్బి సీఐ రాము, 2టౌన్ సీఐ రాఘవరావు, 1టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, డిటిఆర్బి రిటైర్ సీఐ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల ఉద్యమ కెరటం సావిత్రిబాయి పూలే

- గణం నర్సింహ్మ కురుమ.

**హయత్ నగర్, జనవరి 03(క్రైమ్ మిర్రర్):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలోబీసీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో మరియు హయత్ నగర్ మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే, సావిత్రి బాయిపూలే విగ్రహం నిర్మాణాల కమిటీ నాయకులు పారంద స్వామి ఎర్ర రవీందర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీల విద్య, విప్లవ కారిణి, నేటి మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత, వేల సంవత్సరాల స్త్రీల బానిసత్వానికి విముక్తి, మార్గదర్శిని, విద్యా, విజ్ఞానం, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను స్త్రీ జాతికి ప్రసాదించి అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త, భారత దేశపు మొదటి మహిళ ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే అని అన్నారు. శనివారం రోజున 195 వ జయంతి సందర్భంగా హయత్ నగర్ లో ఉన్న జంట విగ్రహాలు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు, రవీంద్ర భారతిలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపురం



మండలం నివాసి అయిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గణం నరసింహ కురుమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణం నర్సింహ్మ కురుమ మాట్లాడుతూ మహారాష్ట్రలోని సతారా లో 1831 జనవరి 3న జన్మించిన సావిత్రిబాయి పూలే తన యొక్క చిన్నతనం నుండి కుల అసమానలతో అవమానపడ్డ సావిత్రిబాయి పూలే చదువు ఒక్కటే ఆయుధమని తన భర్త జ్యోతిరావు పూలే ద్వారా విద్యనందుకొని, అందుకున్న విద్యను స్త్రీలు నాలుగోడల మధ్య ఒంటింటికి పరిమితం కాకుండా చదువుకుంటేనే సమాజం బాగు పడుతుందని 1848లో మొట్టమొదటి మహిళా పాఠశాలను ప్రారంభించి స్త్రీలకు విద్యను అందించిన ఘనత సావిత్రిబాయిపూలే ధని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి భీమ్ రాజు, కేవైసిస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోడూరి అశోక్ కురుమ, మంగ వెంకటేష్ కురుమ, మహిళా నాయకురాలు పార్వతమ్మ, ఇంకా అనేకమంది మహిళలు పాల్గొని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ సుందర్ యాదవ్ భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పులమాలవేసి అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేని అని విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకొని మునుముందు అన్ని రంగాల్లో దూసుకెళ్లాలని అన్నారు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవార్డు గ్రహీత పొలిమేర దశరథ నూతన పాలకవర్గ సర్పంచ్ వార్డు మెంబర్లని సన్మానించి సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ గారికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ప్రతిభను అందజేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు రుద్రారావు లక్ష్మణ్ పల్లపు పరమేశ్వరి ప్రశాంత్ ఈరమళ్ళ దయాకర్ వలిగొండ కవితా సత్యనారాయణ రొండి నర్సింహ్మ దేశపాక మధు పెరిక రాజు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆవుల మాధవి పొలిమేర దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపిఎస్ లో సావిత్రిబాయి పూలే జయంతిమహిళ ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయులు

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 03:** వనిత వంటింటికే పరిమితం కాదని ఎలుగెత్తి చాటి, ఇంటింటికి వెళ్ళి అక్షరాలనందించి, చీకట్లను తొలగించి, తరతరాల జీవితాల్లో వెలుగులు నింపి పూలే అడుగుజాడల్లో కడదాక నడిచిన చదువుల తల్లి,గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎంపిపిఎస్ ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పాఠశాలలో శనివారం రోజున మహిళా ఉపాధ్యాయులు ఎస్ లలిత,డి సంతోషలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నం చిత్తరంజన్, ఉపాధ్యాయులు గడ్డమీది శ్రీనులు సన్మానించడం జరిగింది.



# ఆనాడు 'స్టడీ'కి వెళ్తే సక్రమం.. నేడు వెళ్తే వృథానా ?

- బిఆర్ఎస్ హయాం ఖర్చులపై నోరు మెదపరేం?
- అసలు ఏం మాట్లాడుతున్నారో మీకైనా తెలుసా?
- ఎమ్మెల్యే మాధవరంపై కాంగ్రెస్ నేత యుగంధర్‌రెడ్డి ధ్వజం

**కూకట్‌పల్లి, జనవరి 03 (క్రైమ్ మిర్రర్) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేటర్లు స్టడీ టూర్లకు వెళ్లినప్పుడు ప్రజాధనం వృథా కాలేదా? నాడు లేని బాధ.. నేడు కాంగ్రెస్ హయాంలో స్టడీ టూర్ అనగానే ఎందుకు గుర్తొస్తోందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అధ్యయన యాత్రల పేరుతో ప్రస్తుత ప్రభుత్వం ప్రజాధనాన్ని వృథా చేస్తోందంటూ ఎమ్మెల్యే కృష్ణారావు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.హాస్యాస్పద విమర్శలు..ఎమ్మెల్యే కృష్ణారావు అసలు ఏం మాట్లాడుతున్నారో తెలిసే మాట్లాడుతున్నారా.. లేక తెలియక మాట్లాడుతున్నారా అనే విషయంపై ముందుగా ఆయనకే స్పష్టత ఉండాలని యుగంధర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కార్పొరేటర్లు యాత్రలకు వెళ్తే అది ప్రజాధనం వృథా అనిపించలేదు కానీ.. నేడు కాంగ్రెస్ హయాంలో వెళ్తే మాత్రం వృథా అనిపించడం మీ ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా? అని నిలదీశారు. ఎమ్మెల్యే చేస్తున్న విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు ఈ వ్యాఖ్యలను ఎలా అర్థం చేసుకోవాలో ఎమ్మెల్యేనే సెలవివ్వాలని డిమాండ్ చేశారు. అనవసర విమర్శలు మాని, నిర్మాణాత్మక సూచనలు చేయాలని హితవు పలికారు.



# పట్నం మహేందర్ రెడ్డి కి బండి రమేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు





**కూకట్ పల్లి, జనవరి 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి ఎమ్మెల్సీ ని, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం సందర్భంగా శాలువాతో సన్మానం చేసి, పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జశ్వంత్ రావు, (దేశాల్), కూకట్ పల్లి కంటెస్టెడ్ అభ్యర్థి సంజీవరావు, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు మేకల మైఖేల్, బాబురావు, చెన్నయ్య, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాయిగూడెం సర్పంచ్‌ను ఘనంగా సన్మానించిన ట్రస్మ నాయకులు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** చౌటుప్పల్ మల్లికార్జున స్కూల్ కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కొమ్మయిగూడెం సర్పంచిగా ఎన్నికైన సందర్భంగా శనివారం ట్రాస్మా నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ట్రస్మ జిల్లా అధ్యక్షులు పాలకుర్ల వెంకటేశం మాట్లాడుతూ ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన మల్లారెడ్డి నేడు గ్రామ సర్పంచ్ గా గ్రామాన్ని తీర్చిదిద్ద వలసిన అవకాశం దొరికిందని, తీర్చిదిద్దుతారని విశ్వాసం తమకుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రట్రాస్మా ఉపాధ్యక్షులు కృష్ణారావు, జిల్లా నాయకులు గురునాథపల్లి మల్లేశం, మండల అధ్యక్షులు కృష్ణంరాజు, ఎండి సయ్యిద్ షమీము, శ్రీనివాస్, ట్రినిటీ స్కూలు ప్రిన్సిపాల్ మంజుల,గోదాదేవి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు త్రిపురారం ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలు..



**త్రిపురారం: జనవరి 03:** క్రైమ్ మిర్రర్ నల్లగొండ జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి విజ్ఞానశాస్త్ర (సైన్స్) ప్రదర్శనలో త్రిపురారం ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైందని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తెలిపారు. శనివారం నాడు ఆయన త్రిపురారంలో మాట్లాడుతూ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థినిలు సాయి వర్ష, తేజస్వినిలు తయారు చేసిన గాలిని శుద్ధి చేసే యంత్రం, కృతిమ జీవ శాస్త్రం అనే ప్రదర్శనలు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకోవడంతో పాటు, రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ప్రదర్శనలు తయారు చేసిన విద్యార్థినిలను జిల్లా స్థాయి అధికారులు అభినందించి, త్రిపురారం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు బహుమతులు అందించారని తెలిపారు. ఈ ప్రదర్శన తయారీకి సహకరించిన విజ్ఞానశాస్త్ర (సైన్స్) ఉపాధ్యాయులు సైదా నాయక్, పద్మ, జానకమ్మ లను అభినందించారు.

## రాజీవ్ గాంధీ నగర్ లో స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, జనవరి 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో నెలకొన్న సమస్యలపై స్థానిక అస్సోసియేషన్ సభ్యులు, అన్ని విభాగాల అధికారులతో కలిసి శనివారం కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు కార్పొరేటర్ ని బస్తీలో నెలకొన్న సమస్యలను వివరించారు. బస్తీలో మంచినీటి సమస్య, డ్రైనేజీ మ్యాన్ హోల్స్, కెమికల్ నాలా నుండి తీశిన సిల్ట్ ను తీయకపోవడం వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారు అని తెలిపారు. కార్పొరేటర్ తో పాటు పర్యటిస్తున్న సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ సమస్యలను త్వరలో పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, వాటర్ వర్క్స్ కూకట్ పల్లి సెక్షన్ మేనేజర్ డి.సతీష్, సానిటేషన్ ఎస్ఆర్పి వినయకాంత్ రెడ్డి, రాజీవ్ గాంధీ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శి ఎన్ కే నరేష్తో తో పాటు బిఆర్ఎస్ పార్టీ బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, నాయకులు దేవులపల్లి కృష్ణమూర్తి, నాగేష్ గౌడ్, మొహమ్మద్ సోఫీ, షేక్ అరబ్, మొహమ్మద్ వాహెద్, దుర్గేష్ ముదిరాజ్, స్థానిక ప్రజలు, జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిట్టా సునీల్ యాదవ్

**కూకట్ పల్లి, జనవరి 03 (క్రైమ్ మిర్రర్) :** నూతన సంవత్సరం సందర్భంగా కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర సమన్వయకర్త జిట్టా సునీల్ యాదవ్ శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బుకే అందించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.



# చందన పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**చౌటుప్పల్.జనవరి03.క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చందన పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వరు రామేశ్వరి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ...భారతీయ విద్యా ఉద్యమం తలపెట్టిన తొలి వీరనారి సావిత్రిబాయి పూలే అని తెలిపారు.భారత దేశంలో మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేసి తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా గుర్తింపు పొందారని తెలిపారు.ఎన్నో అవమానాలు ఎదుర్కొని బాలికల చదువు కోసం ఎన్నో పోరాటాలు చేసిందని ఓర్పుతో విజయం



సాధించిందని,ఆమెని ఆదర్శంగా తీసుకొని మహిళలందరూ అన్ని రంగాలలో ముందుండాలన్నారు.సావిత్రిబాయి పూలేని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థినీలు విజయపథంలో నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, పద్మ ,గీత,అర్చన,స్వప్న, జగదీశ్వరి,దీప,లావణ్య, ఉష,తేజ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి : సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్

**సర్పంచ్ రమాదేవి నరసింహా గౌడ్ దంపతులను సన్మానించిన ఉపాధ్యాయులు**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 03 :** అణగారిన జీవితాలకు అక్షరాలను పరిచయం చేసిన అక్షర జ్యోతి సావిత్రిబాయి పూలే అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు..మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ......తన భర్తనే గురువుగా మార్చుకొని దేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా ఎదిగారు..ప్రతి ఒక్క విద్యార్థి సావిత్రి బాయిపులే ను ఆదర్శంగా తీసుకొని ,మంచిగా చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు..ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె బాలప్రసాద్ ఆధ్వర్యములో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులను పాఠశాల బృందంతో కలిసి ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో మహిళలకు రావాల్సిన హక్కులకోసం పోరాడిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు.. గొప్ప స్ఫూర్తి ప్రదాత అని గుర్తు తెచ్చారు సామాజిక సేవకులు లయన్స్ క్లబ్ మునుగోడు సెక్రటరీ పాలకూరి నరసింహ గౌడ్ మాట్లాడుతూ అణగారిన జీవితాలకు అక్షరాలను పరిచయం చేసిన అక్షర జ్యోతి సావిత్రిబాయి పూలే అన్నారు. బడుగుల




బ్రతుకులో చైతన్యం నింపిన తేజోమూర్తి అని, గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు.. పాఠశాల అభివృద్ధికి తన వంతు తోడ్పడతానన్నారు.మహిళా ఉపాధ్యాయులు జి గీత వాణి ,యల్ హేమలత ,హీనా కీసర్, జి శైలజ, వీరమల్ల అపర్ణ, భవాని, లక్ష్మీ ప్రసన్న, నవ్యశ్రీ , పుణ్యవతి, త్రివేణి ,నవ్య లను సర్పంచ్ ఘనంగా సన్మానించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పందుల ఎల్లమ్మ,వార్డు సభ్యులు భీమనపల్లి పవిత్ర కిరణ్, పందుల రంజిత్, శ్రీరామోజు వెంకటేశ్వర్లు,ఉప్పునూతల శ్రీశైలం, పందుల లింగస్వామి, సద్దల శ్రీశైలం, ఉపాధ్యాయులు కే సత్తిరెడ్డి డి వెంకటేశ్వర్లు,శేఖర్, చంద్రం ,రాజేశ్వర్, ఎండి హసన్ కలీం, రత్నయ్య బాబురావు, ప్రదీప్, విద్యాసాగర్ ,రాజు ,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# సర్పంచు బీరప్ప ఆధ్వర్యంలో శ్రమదానం

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపాడు గ్రామంలో శనివారం రోజున సర్పంచ్ చిన్నం బీరప్ప ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు గంగాపురం పరమేష్,చిన్నం శ్రీనివాస్,రాంపాక నరసయ్య,లోడే సునీత,తీగల స్వప్న,తాజామాజీ ఎంపిటిసి మరియాల వెంకటేశ్వర్లు గుప్తా,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,వీబికె మరియాల నాగభూషణం గుప్తా,ఫీల్డ్ అసిస్టెంట్ సాయిరెడ్డి రాధిక,ఆశా వర్కర్ లోడె ధనమ్మ,గ్రామ పంచాయతీ సిబ్బంది,కారోబారు కడకంచి ఆంజనేయులు,భాస్కర్, మారయ్య,గ్రామ నాయకులు గుమ్మిడెల్లి చందు,లోడ శ్రీకాంత్ గౌడ్,లగ్గాని పెద్దబాలరాజు,లగ్గాని రమేష్,కడకంచి ఆంజనేయులు, కడకంచి మల్లయ్య,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రమదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.





# రాజీవ్ ట్రస్ట్ చే ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్.జనవరి 03.క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రం లోని పదవ వార్డులో గల పల్సం యాదయ్య కుటుంబానికి 25,000 రూపాయలను, ధర్మోజి గూడెం గ్రామంలోని బత్తుల శ్రీహరి కుటుంబానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఖయ్యూం చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కుటుంబం సభ్యులకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తూ రాజీవ్ ట్రస్టు ద్వారా ఆదుకోవడం జరుగుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఖయ్యూం, ఆర్గనైజేషన్ సెక్రటరీ నల్ల నరసింహ, చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, ధర్మోజి గూడెం గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజి ఉపసర్పంచ్ కే బుచ్చిరెడ్డి, రాచకొండ భార్గవ్,ఐత రాజు లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్సం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాలే కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి

సామాజిక సమానత్వం, విద్యా అభివృద్ధి లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఎంపీ అభిప్రాయపడ్డారు. అలాగే కన్నెపల్లి ప్రాంత అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఇదే సందర్భంలో మాలే కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో మాలే కులం బీసీ%-%డీ జాబితాలో ఉండటంవల్ల ఉద్యోగాలు, రిజర్వేషన్లలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మాలే కులం ఇప్పటికే ఎస్టీ జాబితాలో ఉన్న విషయాన్ని గుర్తుచేస్తూ, తెలంగాణలోనూ అదే తరహాలో న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , డిసిసి ప్రెసిడెంట్ పిన్నింటికి రఘునాథరెడ్డి స్థానిక నాయకులు,మండల నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# బడుగుల విద్య కోసం పోరాడిన ధీశాలి సావిత్రిబాయి పూలేలి

## మంచిర్యాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సభ

**మంచిర్యాల, 3, క్రైమ్ మిర్రర్** దేశంలో నెలకొన్న అసమానతల కారణంగానే భారతదేశం వెనకబడి పోయిందని గుర్తించిన సావిత్రిబాయి పూలే జ్యోతిబా పూలే దంపతులు కుల వ్యవస్థ నిర్మూలన కోసం జీవితాంతం పాటుపడ్డారని వక్తలు కొనియాడారు. బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంచిర్యాల పూలే భవన్ లో శనివారం సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వివిధ బహుజన సంఘాల నాయకులు మాట్లాడుతూ, కొందరు స్వార్థపరుల తప్పుడు ఆలోచనల కారణంగానే ఈ దేశంలో కుల వ్యవస్థ నెలకొందని, పూలే దంపతులు త్యాగనిరతితో కృషి చేసి కులవ్యవస్థ నిర్మూలనకు పాటుపడ్డారన్నారు. నిమ్నవర్గాలు స్త్రీల విద్య కోసం పాటుపడిన సావిత్రిబాయి పూలే ను అభివృద్ధి నిరోధక కుల దురహంకారులు అడుగడుగునా అవమానించారని వారు తెలిపారు. మహాత్మా పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ కారణంగానే సమాజంలో చైతన్యం వెల్లివిరిసిందని,నేటి కాలపు దేశ పౌరులందరూ పూలే దంపతుల వారసత్వాన్ని నిలుపుతూ



ప్రగతి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రకెక్కిన సావిత్రిబాయి పూలే జన్మదినాన్నే ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక నాయకులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, బహుజన ఐక్యవేదిక నాయకులు కామిల్ల జయరావు, సింగరేణి ఐక్యవేదిక నాయకులు పెద్దపల్లి కోటిలింగం, సామాజిక ఉద్యమకారులు షబ్బీర్ పాషా, అన్నం రమేష్, తాడూరి పోచన్న, బుస్సా యాదగిరి, రవూఫ్, పాటి రాజు, గౌరయ్య వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ముగింపులో భాగంగా

## బహిరంగ సభలను విజయవంతం చేయాలని కోరుతూ

**తాండూర్ జనవరి క్రైమ్ మిర్రర్** తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవనం ఆవరణలో సిపిఐ ప్రచార జాతను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవరి శంకర్ జెండా ఊపి ప్రారంభించారు. అంతముందు అమరవీరుల స్తూపానికి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళు లర్పించారు. శంకర్ మాట్లాడుతూ ఈనెల 3 నుంచి 9 వరకు మంచిర్యాల జిల్లావ్యాప్తంగా ప్రచారం జాత కొనసాగుతుందన్నారు. ఖమ్మంలో 18న 5 లక్షల మంది తో జరిగే బహిరంగ సభ ఉంటుందని ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలన్నారు. భారత గడ్డపై సిపిఐ 100 చరిత్ర అని భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని 1925 డిసెంబర్ 26న సిపిఐ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ పట్టణంలో ఆబిర్వహించిన తరువాతనే మొట్టమొదటిగా సిపిఐ డిమాండ్ చేసిందని. ఆ దిశగా పోరాడిన చరిత్ర సిపిఐది అని. భారతదేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రాంతంలో అనేక పోరాటాలు. ఉద్యమాలు నిర్వహించి నటువంటి పార్టీ సిపిఐ అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం అంతరాలు లేని సమాజం, భూ సంస్కారణాలు అమలు కోసం. పీడిత తాడిత ప్రజలకు అండగా వెట్టిచాకిరి విముక్తికై. బానిసత్వానికి. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా. తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకారులను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని. దున్నేవానికి భూమి నినాదంతో దొరల గడీలను బద్దలు కొట్టి పేదవాడికి



భూములు పంచిన చరిత్ర సిపిఐదని అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారి కోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని జనవరి 18న ఖమ్మం వేదికగా జరిగే 40 దేశాల నుండి కమ్యూనిస్టు నాయకులు హాజరవుతున్నారని ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలి పోతుందని. సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఖమ్మం లో జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ మిట్టపల్లి వెంకటస్వామి. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ. సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, నాయకులు చిప్ప నరసయ్య, బయ్య మొగిలి, కామెర మల్లయ్య, నరాల ప్రహ్లాద్, భీమేష్, సాయికుమార్, చందు తదితరులు పాల్గొన్నారు.

# నందుప్పలో మిషన్ భగీరథ నీరు రోడ్డు పైకి ప్రవహించి ఇబ్బందులు

**ఆసిఫాబాద్: క్రైమ్ మిర్రర్** ఆసిఫాబాద్ మండలం నందుప్ప గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా నింపిన నీరు రోడ్డు పైకి ప్రవహించడం వల్ల రోడ్డు నడవడం కష్టతరంగా మారింది. గ్రామవాసులు, గ్రామంలో సీసీ రోడ్లపై డ్రైనేజ్ సదుపాయం లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు అని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించకుండా, సైడ్ డ్రెన్స్‌లను క్లీన్ చేయకపోవడం వల్ల మిషన్ భగీరథ నీరు వృథాగా పోతోంది., గ్రామస్థులు తక్షణమే సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామస్థులు రోడ్డు నడవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇది పరిష్కారం కావాలని తక్షణమే అధికారులు స్పందించాలని ఆకాంక్షించారు.





# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యా ఉద్యమానికి పునాదులు వేసిన మహానీయురాలని, సామాజిక సంస్కర్త, ప్రధమమహిళా ఉపాధ్యాయురాలని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై యుగంధర్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,పట్టణ అధ్యక్షుడు నానచర్ల రమేష్,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,ప్రజా ఫ్రంట్ మండల కన్వీనర్ రాపోలు పవన్ కుమార్,దేగల అంజయ్య,సలిగంజి బిక్షపతి,పోలేపాక యాదయ్య,పిట్టల అంజయ్య, గొలుసుల మల్లేష్,శీలం స్వామి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నమోదు పంట వివరాల నమోదు వేగవంతం చేయాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** రైతు రిజిస్ట్రేషన్, పంటల వివరాల నమోదు వేగవంతం చేయాలని ఏడిఏ రమేష్ బాబు అన్నారు. శనివారం నూతనకల్ రైతు వేదికలో వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంటల వివరాలు రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు రిజిస్ట్రీ ప్రక్రియలో భాగంగా ప్రతి రైతు తన ఆధార్ నంబర్, భూ పట్టాదారు పాసుబుక్, ఆధార్ తో లింకు ఉన్న మొబైల్ నెంబర్ తో వివరాలు, పంటల సమాచారం సక్రమంగా నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. రైతులకు సంబంధిత ఐడీ ద్వారా నమోదు పూర్తిచేసుకోవడం వల్ల ప్రభుత్వ పథకాల లబ్ధి సులభంగా అందుతుందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో మల్లారెడ్డి,ఏఈవో జానయ్య, మౌనిక,భవ్య ,హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

